కర్నూలు | నంద్యాల
వార్త
17 ఏప్రిల్ 2026 శుక్రవారం పేజీలు 4

ప్రతి పథకం అర్హులైన వారికి చేరేలా అధికారులు కృషి చేయాలి

: ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి

డోన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పేద మహిళల కోసం ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం పట్టణంలోని క్లబ్ హౌస్ నందు నంద్యాల జిల్లా పిడి వెంకట దాస్ డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీల తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు ప్రతి పథకాల అమలు ప్రగతి నివేదికలు అలాగే ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు ముఖ్యంగా మహిళ సంఘాలు స్వయం ఉపాధి అవకాశాలు మరియు పేదల ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు మెప్మా కార్యకలాపాల ద్వారా పట్టణ పేదల ఆర్థిక అభివృద్ధి మరియు మహిళల సాధికారతతో మెప్మా కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వలంబన కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగు పరచడంలో మెప్మా సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు అదేవిధంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణలు ఉపాధి అవకాశాల కల్పన బ్యాంక్ లింకేజీల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేసే విధంగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు పట్టణ పేదల జీవితాలలో స్థిరమైన మార్పు తీసుకురావడం లక్ష్యంగా కార్యకలాపాలు మరింత విస్తరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్లకే పని రాజు మెప్మా అధికారి సెమినా సువర్ణ ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

ఎస్సార్బీసీ కాలనీలో.. ఈద్గా కూల్చివేత వివాదం..!

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హౌస్ అరెస్ట్

బనగానపల్లె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

పట్టణంలోని ఎస్సార్బీసీ కాలనీలో ఉన్న ఈద్గాను రెండు రోజుల క్రితం కూల్చివేయడంతో వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో ఘటనాస్థలాన్ని సందర్శించేందుకు బయలుదేరిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు ఆయనను ముందుకు వెళ్లనీయకుండా నివారించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం కాటసాని రామిరెడ్డి నివాసం వద్దకు చేరుకున్న పోలీసులు నోటీసులు అందజేసి ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో ఆయన నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ, ఈద్గాను కూల్చివేస్తున్న సమయంలో పోలీసులు ఏ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సంఘటన అనంతరం అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నిస్తే అడ్డుకోవడం సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు సంబంధించిన ధార్మిక, ఆధ్యాత్మిక కేంద్రాలను కూల్చివేయడం అన్యాయమని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. అలాగే కూటమి ప్రభుత్వంలో ముస్లింలకు అన్యాయం జరుగుతోందని, దీనికి తగిన ప్రతిఫలం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసుల వ్యవహార శైలిపై కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాటసాని రామిరెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అబ్దుల్ ఖైర్, రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, బనగానపల్లి పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్, ఎంపిటిసి తాహెర్, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, యువజన విభాగం నాయకులు అంబటి రవికుమార్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మైనార్టీ నాయకులు, కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇతర కార్యకర్తలు కూడా హాజరై సంఘటనపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఘోర.. రోడ్డు ప్రమాదం..!



మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామం దాటిన తర్వాత మలుపు వద్ద గురువారం తెల్లవారు జామున 3;30 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతిచెందగా, 9 మంది తీవ్రంగా గాయపడిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

- రాఘవేంద్రస్వామి దర్శనానికై వస్తూ పరలోకాలకు...
- తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం
- ప్రయాణికులతో వెళ్తున్న గూడ్స్ వాహనం ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని ఢీ....
- ప్రమాద ప్రాంతంలో 5 మంది మృతి
- చికిత్స పొందుతూ ముగ్గురు మృతి
- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన సీఐ దస్తగిరి, పోలీసులు
- మెరుగైన చికిత్సల కోసం 9 మంది కర్నూలుకు రెఫర్... ఇందులో నలుగురి పరిస్థితి విషమం
- మరో నలుగురు ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలింపు
- బొలెరో గూడ్స్ వాహనంలో మొత్తం 21 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం...
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

• వివరాలు 2లో

మంత్రాలయం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

కర్ణాటక రాష్ట్రం చిక్కమంగళూరు పట్టణ సమీపంలోని ఉదేవ గ్రామం, కణాయకనహల్లి గ్రామానికి చెందిన 21 మంది భక్తులు మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కేఏ46 9745 నంబర్ గల బొలెరో గూడ్స్ వాహనంలో బయలుదేరారు. గురువారం తెల్లవారుజామున 3;30 గంటల సమయంలో మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామం దాటిన తర్వాత మలుపు వద్ద

వంటింట్లో వనవాసం.. హోటళ్ళలో విలాసం..!

- బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలెండర్లు
- రూ.2500 నుండిరూ.3500 వరకు వసూలు

ఆలూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:

గ్యాస్ సిలెండర్ల సరఫరాలో ఏజెన్సీ నిర్వాహకులు వినియోగదారులకు చుక్కలు చూపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న పట్టించుకోనే నాధుడే లేదని ప్రజలు బాహటంగానే ఆరోపిస్తున్నరు.

వంటింట్లో వనవాసం..హోటల్లో సిలిండర్ విలాసం :

సామాన్యుడు గ్యాస్ దొరకక ఇబ్బందులు పడుతున్నాడు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ఒక్కొక్క సిలిండర్ రూ.2500 నుండి రూ.3500 వరకు విక్రస్తూన్న సంభంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ఆలూరు మండలంలో పేదవాడి వంటింట్లో మంట పుట్టించేలా గ్యాస్ మాఫియా రెచ్చి పోతుంది. గృహా వినియోగదారునికి ఇంటి అవసరాలకు ఇస్తున్న సబ్సిడి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల అండదండలతో చీకటి మాటున బ్లాక్ మార్కెట్ తరలించి వేలాది రూపాయలు మూడు పువ్వులు ఆరు కాయలుగా దోచుకుంటు న్నారు. ప్రశ్నిస్తే ఎప్పుడో ఒకప్పుడు ఇచ్చే గ్యాస్ కూడా ఇవ్వము. అన్‌లైన్లో చేసుకోండి వచ్చినప్పుడు ఇస్తాం అంటు సామాన్యులను బెదిరిస్తూ బ్లాక్‌మార్కెట్ దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న పర్యవేక్షించాల్సి న రెవిన్యూ అధికారులు ప్రవర్తిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన సంభంధిత అధికారులు దాడులు చేస్తే డొమాస్టిక్ సిలిండర్లతో పాటు సబ్సిడి సిలిండర్లు సైతం హోటళ్ళు, రెస్టారెంట్లలో కుప్పలు తెప్పలుగా అక్రమంగా నిలువ చేసిన గ్యాస్ సిలిండర్లు దొరకుతాయని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నీటి హక్కుల కోసం సీమ ప్రజలు పోరాటం చేయాలి

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

వైఎస్ఆర్సీ పీ ఆధ్వర్యంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై సమాలోచన కార్యక్రమం కర్నూల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ భూపాల్ రెడ్డి మరియు వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన రాయలసీమ నీటి ప్రాజెక్టులపై రాయలసీమ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాయలసీమ అభివృద్ధికి అవసరమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని విమర్శించారు. గోరుకల్లు రిజర్వాయర్, ఎస్ఆర్బీసీ, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రారంభమయ్యాయని, వాటి పూర్తి విషయంలో తరువాత ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీమ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, దాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ, సీమ ప్రజలు తమ నీటి హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, బుట్టా రేణుక, ఆదోని మాజీ శాసనసభ్యులు వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం శాసన సభ్యులు వై బాల నాగిరెడ్డి, ఆలూరు శాసన సభ్యులు విరూపాక్షి, ఎమ్మిగనూరు ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి, పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి, కర్నూలు జడ్పీటీసీ ఛైర్మెన్ పాపిరెడ్డి, ఎమ్మెల్సీ డా. మధు సూదన్, రాష్ట్ర అధికార ప్రతినిధి బీవై రామయ్య, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, విజయా డైరీ ఛైర్మెన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

10 సూత్రాల అమలు కీలకం

: స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రూపొందించిన 10 సూత్రాలు

కర్నూలు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

జిల్లా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "స్వర్ణాంధ్ర విజన్ 2047"లోని 10 సూత్రాల అమలు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, ఫార్మర్ అగ్రిటెక్, స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి భద్రతలో భాగంగా "జలధార-జలహారతి" కార్యక్రమం ద్వారా పాత నీటి వనరులను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ప్రతి నీటి చుక్కను భూగర్భంలోకి చేర్చడమే లక్ష్యమని, దీనివల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలకు నీటి లభ్యత పెరిగి, విద్యుత్ వినియోగం తగ్గుతుందని వివరించారు. జీరో పావర్టీ లక్ష్య సాధనకు ఉపాధి అవకాశాలు పెంచి తలసరి ఆదాయం పెంచాలని సూచించారు. సెర్ప్ ద్వారా వే సైడ్ అమినిటీస్ ఏర్పాటుకు స్వయం సహాయక సంఘాలతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అవసరమైన శిక్షణ, రుణాలు అందించి ప్రోత్సహించాలని ఆదేశించారు. జనాభా నియంత్రణలో భాగంగా ఫ్యామిలీ ప్లానింగ్ లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ గర్భధారణలను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వ్యవసాయం-అగ్రిటెక్‌లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అనుకూల పంటలను ఎంపిక చేయాలని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పునరుత్పాదక శక్తి వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఓ భారతి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గజ్జహళ్లిలో కలుషితనీరు సరఫరా..!

- రంగు మారి దుర్వాసన వస్తున్న నీరు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

హొళగుంద, ఏప్రిల్ 16, ప్రభాతవార్త;

మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు కలుషితంగా మారి నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి రంగు మారిపోయి ఉండడం, దుర్వాసన రావడం, కుళాయిల నుంచి బ్యాక్టీరియా మరియు చిన్న పురుగులు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నీటిని తాగడానికి కూడా వీలుగాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కలుసిత నీటి వల్ల జ్వరం, విరేచనాలు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

"మీ రక్షణ - మా బాధ్యత" ర్యాలీకి శ్రీకారం

- మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

కర్నూలు మెడికల్ కాలేజీలో మహిళలపై నేరాల నివారణకు అవగాహన కల్పించేందుకు "మీ రక్షణ - మా బాధ్యత" పేరుతో కర్నూలు మెడికల్ కళాశాల ఆడిటోరియంలో గురువారం అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. సమస్యల విషయంలో ఎలాంటి సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయని పేర్కొంటూ అత్యవసర సమయంలో 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు. మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించగా, వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీరాములు మహిళలు శక్తి యాప్ వినియోగంతో పాటు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం ఎస్పీ ప్రొఫెసర్లు, డాక్టర్లను సన్మానించగా, ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సి. యం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే

ఆదోని ఏప్రిల్ 16 ప్రభాతవర్త :

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరం అని ఎమ్మెల్యే పార్థసారథి ఉన్నారు. గురువారం ఆదోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 50 మంది లబ్ధిదారులకు గురువారం దాదాపు 18,72,942 లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,బిజెపి నాయకులు ,జనసేన నాయకులు మరియు గ్రామ స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్ బదిలీ

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః

మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈమేరకు గురువారం ప్రభుత్వం జీవో నం.414 జారీచేసిది. ఆయన స్థానంలో చల్లా ఓబులేసును నియమించింది. గత ఏడాది జూలై 11 కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ 9 నెలల పాటు నగరానికి సేవలు అందించారు. నగర ప్రజల ఆశలకు ఆకాంక్షలకు అనుగుణంగా పనితీరు కనబరిచారు. పారిశుద్ధ్యం, పచ్చదనం మౌలిక సదుపాయాల కల్పన వినూత్న కార్యక్రమాలతో అనతికాలంలోనే నగరప్రజల్లో మెప్పు పొందారు. నగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించారు. రూ.30 కోట్లతో రహదారులు, డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులు ప్రారంభించారు. పాలనలో పారదర్శకత, జవాబుదారితనం, బాధ్యతాయుతంగా వ్యవహారించేందుకు క్రమ శిక్షణలు తీసుకొని కొన్ని విభాగాలను ప్రక్షాళన చేశారు. జగనాన్థ గుట్టపై టిడ్కో గృహాలను మరమ్మత్తులు పూర్తి చేసి వందలాది పేదలకు అందుబాటు లోకి తీసుకువచ్చారు. గృహాల కోసం డీడీలు కట్టిన వారికి తిరిగి చెల్లింపుల కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించారు. భవన నిర్మాణాల వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించేవిధంగా అమలు చేశారు. ప్రజలతో నేరుగా మమే కమయ్యే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన మంత్రి నరే ంద్ర మోడీ పర్యటనను విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషిం చారు. వచ్చిన కొత్తలో సంతోష్ నగర్ వద్ద పైప్‌లైన్ లీకేజ్ సమస్య అత్యవసరంగా పరిష్కరించి తాగునీటి ఇబ్బందులు లేకుండా ట్యాంకుల ద్వారా పక్కా ప్రణాళిక

అభివృద్ధి అంటేనే టిడిపి.. ఎమ్మెల్యే కేఈ

తుగ్గలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ, ప్రజల సంక్షేమం అంటేనే టిడిపినే అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చెరువు తండా గ్రామంలో రూ.26.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను పూర్తిగా విస్మరించిందని, అభివృద్ధిని కుంటుపరిచిందని మండిపడ్డారు. తండా గ్రామల్లో రోడ్లు, మౌలిక వసతులు అన్న టీడిపి హయంలోనే విపిగంగా అభివృద్ధి చెందాయని, వైసిపి పాలనలో గ్రామాలు వెనుబాటుకు గురి అయ్యాయని ఆయన విమర్శించారు. తండాలను మజరా గ్రామాల నుండి విడదీసి వాటికి స్వతంత్ర గుర్తింపునిచ్చి సర్పంచ్ వ్యవస్థను తీసుకు వచ్చింది తెలుగుదేశం పార్టీనే అని ఆయన గుర్తు చేశారు.ఇది మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి దూరదృష్టి వలనే సాధ్యమైందని కొనియాడారు. వైసిపి వైఫల్యాలకు విసుగిపోయి అభివృద్ధి పట్ల ఆకర్షితులై చెరువు తండా చెందిన వైసిపి వార్డు సభ్యులు జయరాముడు నాయక్,దేవమ్మ

దంపతులు ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరారు.వారిని ఎమ్మెలేయ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే రాబోయే రోజుల్లో వైసిపికి భారీ షాకులు తప్పవని, గ్రామస్థాయిలో ప్రజలు పెద్ద ఎత్తున టిడిపి వైపు మళ్లుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బత్తిన వెంకట్రాముడు, ఎస్టీసెల్ గిరిజన సలహా మండలి సభ్యుడు వెంకటపతి, తిమ్మయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి. వెంకటస్వామి, చంద్రన్న, బాలన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణుడు, లక్ష్మణస్వామి5, హోటల్ మల్లి, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

హొళగుంద, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆలూరు సీడీపీఓ నరసమ్మ, హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల, డీసీపీఓ శారద అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండలకేంద్రమైన హొళగుంద బస్టాండు వద్ద ఉన్న కన్నడ పాఠశాల ఆవరణలో బాల్యవివాహాలను అరికడదామని కళాజాతా బృందం ద్వారా ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలూరు సీడీపీఓ నరసమ్మ, హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల, డీసీపీఓ శారద మాట్లాడుతూ మనమందరం బాల్యవివాహాల నిర్మూలన కోసం సమాజమంతా కలిసికట్టుగా ముందుకు రావాలన్న ఉద్దేశ్యంతో హొళగుందలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతారన్నారు. ఆడ పిల్లలకు 18 ఏళ్లు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయవచ్చన్నారు. ఎక్కడైనా బాల్యవివాహం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. బాలికలను తల్లిదండ్రులు బాగా చదివించాలన్నారు. చదువుతోనే బాలికలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. బాల్యవివాహాలు చేయడం వల్ల మాతా శిశు మరణాలు పెరుగుతాయని అవగాహన కల్పించారు. మనమందరం కలిసి బాల్యవివాహాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని నినాదాలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిబారాణి, శ్రీలక్ష్మి, పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గడివేములవాసికి తమిళనాడులో వైద్యరత్న అవార్డు

గడివేముల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; గడివేముల గ్రామానికి చెందిన కైరో ప్రాక్టీస్ (ఆల్టర్నేటివ్ మెడిసిన్) ఎండీ డాక్టర్ చిత్తగొండ సాయిశంకర్‌కు తమిళనాడు రాష్ట్రం మధురైలో వైద్యరత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. 2015లో కొణిదలవాసి చిత్తగొండ సాయిశంకర్ గడివేముల గ్రామానికి వచ్చి అమ్మ ఆసుపత్రిని నెలకొల్పారు. ఐదు సంవత్సరాల నుంచి కైరో ప్రాక్టీస్ బోన్ సెట్టింగ్ ట్రీట్‌మెంట్‌లో చదువుకుంటూ డాక్టర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టి కోత, కుట్టు ఆపరేషన్ లేకుండా నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్‌మెంట్‌ను ప్రజలకు అందించి అమ్మ కైరో ప్రాక్టీస్ నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్‌మెంట్ ఆసుపత్రిని ప్రారంభించి, అనతి కాలంలోనే ప్రజలందరి మన్ననలు పొందాడు. కర్నూలు జిల్లా, విజయవాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, జగిత్యాల, కోదాడ, కర్ణాటక రాష్ట్రంలో బరంపూర్ ఇలా నాలుగు రాష్ట్రాల్లో 16 బ్రాంచ్‌లను ఏర్పాటు ఏచసి కుట్టు కోత ఆపరేషన్ లేకుండా నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్‌మెంట్‌ను ప్రజలకు అందించి సేవలు చేశారు.మెడనొప్పి,బభజం నొప్పి, సయాటిక నొప్పి నడుము నొప్పి, తుంటి ఎముకల నొప్పికి ఎటువంటి కోత ఆపరేషన్ లేకుండా నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్‌మెంట్‌ను అందించి ప్రజల మన్ననలను చూరగొన్నాడు.ఇతని సేవలను తమిళ నాడు రాష్ట్రం గుర్తించి గురవారం మధరైలో వైద్యరత్న అవార్డును బమూకరించి సత్కరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉడడం వల్ల శీతలపానీయాలు తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని ఆళ్లగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా.నరసింహ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ శిల్పానగర్‌లోని శారదాశిల్ప మందిరం అవరణలో అర్బన్ హెల్త్ సెంటర్ వారు ప్రముఖ శిల్ప దురగడ్డ రవీంద్రచారి ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డా.నరసింహ తమ సిబ్బందితో శిల్పకళ మందిరంలో పనిచేసే కార్మికులకు శిల్పులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం శారదా శిల్పమందిరం అధినేత దురగడ్డ రవీంద్రచారి మాట్లాడుతూ డాక్టర్లు ఉచిత వైద్యశిబిరం ద్వారా మా పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్యపరీక్షలు చేసి వైద్యం అందించి మందులు ఉచితంగా అందించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మాప్రాంతాల్లో సీజనల్ ప్రకారం నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం శిల్ప దురగడ్డ రవీ ంద్రచారి సావి త్రమ్మలు వైద్యసిబ్బందికి వైద్యం కోసం వచ్చిన ప్రజలకు భోజనం వసతి కల్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌జీవోస్ సహాధ్యక్షులు వి దస్తగిరిరెడ్డి, సూపర్‌వైజర్ శాంతిప్రసన్న, టీబీ విభాగం సూపర్‌వైజర్ ప్రసన్నకుమార్‌రెడ్డి, ల్యాబ్‌టెక్నిషియన్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యల పరిష్కారం



కొత్తపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః రీ సర్వేతో రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. ఆమె గురువారం రీసర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోకవరం గ్రామంలో భూముల రీసర్వేపై గ్రామసభలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ రీసర్వేలో ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కరించనున్నామని తెలిపారు. రీసర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి కొత్త పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా ప్రభుత్వం రైతులకు స్పష్టమైన హక్కులు కల్పిస్తుందన్నారు. రీసర్వేకు రైతులంతా సహకరించాలని రెవిన్యూ అధికారులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, నాయకుడు స్వామిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవరకు ప్రతిఒక్కరు సహకరించాలి

– సిఐ రాము



రుద్రవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః మండల కేంద్రం రుద్రవరంలో ఈనెల 20,21, తేదిల్లో నిర్వహించే పెద్దమ్మతల్లి దేవరకు ప్రతిఒక్కరు సహకరించాలని సిఐ రాము అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో రుద్రవరం గ్రామపెద్దలు, వివిధశాఖల అధికారులతో, ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరంలో సుమారు 9 ఏళ్ళ తరువాత జరుగుతున్న పెద్దమ్మతల్లి దేవరకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈదేవరకు భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ మల్లింపు పార్కింగ్ సౌకర్యాలు, ప్రజల ఆరోగ్యం దృష్టిలో వుంచుకొని అత్యవసర వైద్యకేంద్రాలు వాటి తాలూక మందులు, అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో పారిశుద్యం, త్రాగునీరు. ఎక్కడా లోపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ పెద్దమ్మతల్లి దేవర ఉత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈపెద్దమ్మ తల్లి దేవరలో ఏవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదని సిఐ రాము తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐలు రాంభూపాల్‌రెడ్డి, బాలన్న, డిప్యూటి ఎంపీడివో ప్రసాద్‌రెడ్డి, వైద్యాధికారి శ్రావణి, విద్యుత్ ఏఈ రాజశేఖర్, ఆర్టీసి సిబ్బంది, ఫైర్‌స్టేషన్ సిబ్బంది, గ్రామపెద్దలు ఎల్వి రంగనాయకులు శెట్టి, పోలా గురుమూర్తి, గొల్ల పెద్దన్న, గఫూర్ సాహెబ్, ఎస్ఈ శేఖర్ పాల్గొన్నారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపీ బైరెడ్డి శబరి

– శబరి ఎంపికపట్ల హర్షం – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు



పాములపాడు, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి సేవలను గుర్తించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం పట్ల నంద్యాల జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు కురువ రమేష్, నాయకులు ఉశేన్‌బాషా, వెంకటస్వామి, నాగరాజు, అలిబాష, మధు, హర్షం వ్యక్తపరిచారు. కురువ రమేష్ మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి పార్టీ పట్ల నిబద్ధత కలిగి క్రమశిక్షణగా పార్టీ అభివృద్ధి కోసం మరో పక్క నంద్యాల పార్లమెంటు అభివృద్ధి కోసం ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ఆమె సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమె జాతీయ ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో ఎన్నడు లేనివిధంగా తొలిసారి మహిళకు ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం మహిళలను గౌరవించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. టీడీపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తు వారి సేవలను వినియోగించుకునేవిధంగా పార్టీని, ఇటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తు ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రధానకార్యదర్శి ఎంపికైన బైరెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని రాష్ట్రానికి, పార్టీకి ఎన్నోసేవలు అందించాలని ఆయన కోరారు.

అన్నదాత ఇంట మెరిసిన విద్యాకుసుమం

బండిఆత్మకూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః సాధనమున పనులు సమకూరు దరలోన అన్న చందాన సాధన చేస్తే దేనైనా సాధించవచ్చని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని మధులోహిత ఇంటర్ బైపీసీలో 988/1000 మార్కులు సాధించి స్టేట్, జిల్లాస్థాయిలో టాపర్‌గా నిలిచారు. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని వెంగలరెడ్డిపేట గ్రామానికి చెందిన వెంకటాపురం ఈశ్వరయ్య, లక్ష్మీజయంతిలకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వీరిది సాధారణ రైతుకుటుంబం, ఈదంపతుల ముగ్గురు పిల్లలు ప్రభుత్వ పాఠశాల అయినా ఏపీ మోడల్‌స్కూల్ బండిఆత్మకూరు నందు విద్యను అభ్యసించారు. పెద్ద కుమార్తె మధులోహిత అత్యధిక మార్కులు సాధించి జిల్లాస్థాయిలో టాపర్‌గా నిలువడం ఆ తల్లిదండ్రులకు ఎనలేని సంతోషం కలిగించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రఫీ గురువారం పాఠశాలకు పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 163 ఏపీ మోడల్ స్కూల్స్ లో బైపీసీ గ్రూప్‌లో మన పాఠశాలకు చెందిన మధులోహిత స్టేట్ టాపర్‌గా నిలువడం, నంద్యాల జిల్లా టాపర్‌గా నిలువడం ఆనందంగా ఉందన్నారు. ఈసందర బ్ంగా మధులోహిత తాను ఈస్థాయికి రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయ సిబ్బందికి తనను ఎంతగానో ప్రోత్సహించిన తల్లిదండ్రులకు తన బాబాయి వెంకటాపురం శ్రీనివాలసులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

త్వరలోఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్‌గా ఎస్. బేబి..!?

ఆత్మకూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ గా ఎస్.బేబి పురపాలక సంఘం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు ప్రస్తుతం ఆమె అదోని మున్సిపాలిటీలో రెవెన్యూ ఆఫీసర్ (కేటగిరీ॥) గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ బదిలీల ఉత్తర్వుల్లో భాగంగా ఆమెను ఆత్మకూరుకు బదిలీ చేస్తూ,ఖాళీగా ఉన్న మున్సిపల్ కమిషనర్ పోస్టులో నియమించారు.తన స్వంత వేతన శ్రేణిలోనే (ఆన్ హెర్ ఓన్ పే) ఈ నూతన బాధ్యతలను చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. త్వరలోనే ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఆదర్శ పాఠశాలలో..విద్యార్థి చేయి విరగొట్టిన తోటి విద్యార్థులు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : ఆదర్శ పాఠశాలకు పంపాలంటేనే ఒకింత ఆందోళన చెందే విధంగా వ్యవహరిస్తూ విద్యార్థులే మరో విద్యార్థి చేయి విరగొట్టిన సంఘటన గురువారం జరిగింది. విద్యార్థి కాలు మరో విద్యార్థికి తగలడంతో ఆగ్రహించిన తోటి విద్యార్థులు ఆ విద్యార్థి చేయి విరగొట్టారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపల్, ఉపాధ్యాయలను నిలదీశారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో జూపాడుబంగ్లాకు చెందిన అజెయ్ ఏడవ తరగతి చదువుతున్నాడు. ఉదయం పాఠశాల బ్రేక్ టైమ్‌లో విద్యార్థులు వాష్‌రూమ్‌కు వెళ్లుతుండగా అజెయ్ కాలు వెంకటయ్యకు తగలడంతో వివాదం తలెత్తింది. పొరపాటున తన కాలు తగిలిందని, క్షమించమని అజెయ్ వెంకటయ్యను కోరాడు. అయితే పక్కనే ఉన్న మరో విదా ్యర్ధి అజెయ్‌ని కొట్టడం చేతకాదని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. ఈ మాటలకు రెచ్చిపోయిన వెంకటయ్య, రామాంజిలు అజెయ్‌ని బాతురూమ్‌లో వేసి చితగ్గొట్టారు. దీంతో స్పృహకోల్పోయి అజెయ్ కింద పడిపోయినా వదల కుండా రెండు చెంపలను పగలగొట్టారు. వారి పెనుగులాటలో అజెయ్ చేయి విరిగింది. ఈ విషయం తెలుసుకున్న అజెయ్ తండ్రి అంజి పిల్లవాడు ఎలా ఉన్నాడని చూసేందుకు తరగతి గదిలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేయగా ఉపాధ్యాయలు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తన బిడ్డకు న్యాయం చేయకపోతే ఊరుకునేది లేదంటూ నిలదీశారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స నిమిత్తం అజెయ్‌ని ప్రైయివేట్ ఆస్పత్రికి తరలించారు.

టీడీపీ నేత తల్లి మృతి

ప్యాపిలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మండలంలోని నల్లమేకలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నేత రాజశేఖర్ నాయుడు తల్లి మృతి చెందారు. సమాచారం అందుకున్న యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తల్లిని కోల్పోయిన టీడీపీ నేత రాజశేఖర్ నాయుడు ను టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖాజాపిర, రాంపురం నాగేశ్వరావు, నల్లమేకలపల్లి సత్యం, ఆదిరెడ్డిలు పరామర్శించారు.

విజ్ఞానంతో చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చు..

చాగలమర్రి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : విద్యార్థులు విజ్ఞానం పెంపొందించుకొని చదివితేనే అద్భుత ఫలితాలు సాధించ వచ్చని ఎస్‌విఎన్‌విఎస్‌ఆర్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రమణగుప్త డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రఘురాం లు పేర్కొన్నారు. గురువారం స్థానిక వాసవి జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలం మొదటి స్థానం, రెండవ స్థానం, మూడవ స్థానాల స్థానాలలో తాలూకా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఎంపీసీ, బైపీసీ, సీఈసీ విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల యాజమ్యాన్యం, ప్రిన్సిపల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కళాశాల, కార్యదర్సులు బొడ్డు పుల్లారెడ్డి, విద్యాసాగర్ రామ కృష్ణ భగవాన్, శేషయ్య, మాదవ్, సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.

కవులు, కళాకారులను ఆదరించడమే లక్ష్యం

బనగానపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : కవులు, కళాకారులను ఆదరించి ప్రోత్సహించడమే తమ ప్రధాన లక్ష్యమని శ్రీఅరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు, పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని బిసి గుర్రెడ్డి కాలనీలో ప్రియదర్శిని స్కూల్ ఎదుట బుధవారం సాయంత్రం సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ మ్యాజిక్ షో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు కళారత్న జీవీఎన్ రాజు, మెజీషియన్ అలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ, పురాతన కాలం నుంచి రాజులు, చక్రవర్తులు, ప్రజాస్వామ్య వాదులు కళలను ప్రోత్సహిస్తూ కవులు, కళాకారులను ఆదరించేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత కాలంలో అలాంటి ఆదరణ తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ల ప్రభావంతో సాహిత్య, కళా సభలకు ప్రజల స్పందన తగ్గిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అన్నమాచార్యులు, వేమన, పుట్టపర్తి నారాయణాచార్యులు, మొల్ల, కట్టమంచి రామలింగారెడ్డి వంటి మహనీయులు ఈ నేలపై జన్మించారని గుర్తు చేశారు. బుర్రకథ, పిచ్చికుంట్ల కథ, కోలాటం, జానపద కళలు ఒకప్పుడు విస్తృత ప్రజాదరణ పొందాయని, వీధి నాటకాలకు కూడా విశేష ఆదరణ ఉండేదని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాహిత్య, కళా కార్యక్రమాల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నప్పటికీ, తమ సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమాలను ఆదరించాలని కోరారు. అనంతరం నిర్వహించిన మిమిక్రీ మ్యాజిక్ షో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బలరామయ్య, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, జ్యోతిష్యం వెంకటరాముడు, మక్బుల్ హుస్సేన్, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, టీఎన్ఆర్ గోపాల్ రెడ్డి, బచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలి..



ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్ మురహరి రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే, కర్ణాటక రాష్ట్రంలోని చిక్మంగళూరు నుండి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు ప్రయాణిస్తున్న అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం, ఎదురుగా వస్తున్న సిమెంట్ లోడ్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే ఐదుగురు మృతి చెందగా, గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మరి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది.గాయపడిన వారిలో నలుగురు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరికొందరు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపైకర్నూలు జిల్లా వైస్సార్సీపీ ఉపాధ్యక్షులు కేఆర్ మురహరి రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మురహరి రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఎకోటూరిజం అబివృద్ధికి సియస్ఆర్ నిదులువినియోగం

నంద్యాల, ఏప్రిల్ 16,ప్రబాతవార్తప్రతినిధి : జిల్లాలో ఎకో టూరిజం అబివృద్ధికి సియస్ఆర్‌సిదులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సూచించారు. గురువారము కలెక్టరేట్ లోరని వీడియో కాన్ఫరెన్సు హాలుల్లో అటవీ శాకకు సంబందించి వివిద అంశాలపై సంబందిత అదికారులతో సమీక్ష సమావేసము నిర్వహించారు,. ఈ సమావేషములో జేసి కార్తిక్ జిల్లా యస్పి సునీల్‌షెరాన్, ప్రాజెక్టు టైగరు డిప్యుటి డైరెక్టరు అనురాగ మీనా అత్మకూరు డిప్యుటి డైరెక్టరు విఘ్నేస్‌అపావు,డియఫ్ఓ నాగమునీశ్వరి డిఆర్ఓ రాంనాయక్ సర్వే ఏడి శ్రీరామ్‌మోహన్ డియంజిఓ వేణుగోపాల్, దేవదాయశాఖ అదికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో టూరిజం అబివృద్ధికి కార్పొరేట్ సోషలన రెస్పాన్సి బిలిటి (సియస్ఆర్) నిదులను వినియోగించుకోవాలన్నారు. దీనివల్ల పర్యాటకకుల రాక పెరిగి వారికి అహ్లాదకర వాతావరణము కల్పించవచ్చుని తెలిపారు. ఈ దివగా తగిన ప్రతిపాదనలు సిద్దం చేయాలని అటవీ శాఖ అదికారులను అదేశించారు కృష్ణనందిలో నిర్వహించిన జయింట్ ఇన్స్పెక్షన్ అనంతరము కొంత ప్రాంతాన్ని అటవీ భూమిగా గుర్తించినట్లు పేర్కొంటూ అక్కడ ఉన్న విద్యుత్ కలెనెక్షన్‌లు తొలగించి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. బ్యాంబూప్రాజెక్టు అమలుకు హార్టికల్చర్ శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన సహకారము పొందాలని తెలిపారు. బనగానపల్లె మండలం గులాంఅలీబాద్ లెఒ ఫారెస్టు యాక్ట్ సెక్షన్ 16 కింద డికెట్ రద్దు మరియు అక్రమణలపై సమగ్ర అద్యయనము చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యు అదికారులను అదేశించారు. పచ్చరల ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి ఇబ్బంది లేక పోయినా గ్రామ పంచాయితీ చెత్త పారవేత సమస్యపై జిల్లా పంచాయితీ అదికారులు తోణం చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు.సర్వనరసింమాస్వామి దేవాలయం అబివృద్ధికి అవసరమైన పాత గెజిటన ప్రతులను సమర్పించాలని దేవాదాయ శాఖ అదికారిన అదేశించారు. రెవెన్యు రికార్టులో అటవీ భూములవివరాలపై మగ్గురు డియస్ఓలు రెవెన్యు అదికారులు సమన్వయముతో సమస్యలను పరిస్కరించాలని కలెక్టరు సూచించారు. అత్మకూరు పరిదిలో రిజర్వు పారెస్టుగ ఖవేబ్ల్యాండ్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతము చేయాలని అలాగే శ్రీశైలం దేవస్థానము నుంచి రావాల్సిన నిదులను త్వరిగతిన మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ చెక్ పోస్టులను పోలీసు కంట్రోల్ రూమ్‌తో అనుసందానము చేసి భద్రతను మెరుగుపరచాలని లోతైన అటవీ ప్రాంతాలకు వెళ్లే సందర్బాల్లో సమాచారము పంచుకునే వ్యవస్థను బలోపేతము చేయాలని కలెక్టరు అదేశించారు. జిల్లా యస్పి సునీల్ షేరాన్ మాట్లాడుతూ ఎశైలంముఖద్వారా నుంచి సాక్షి గణపతి అలయం వరకు అదిక రద్దీ ఉన్న నేపద్యములో రహదారులను వెడల్పు చేయడము సాక్షి గనపతి అలయం వద్ద పార్కింగ్ సౌకర్యాలను విస్తరించడముపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఘోర.. రోడ్డు ప్రమాదం..!

(మొదటి పేజీ తరువాయి) : బొలెరో వాహనం డ్రైవర్ నిద్రమత్తులో ఎదురుగా మంత్రాలయం వైపు నుంచి వస్తున్న సిమెంట్ లోడ్ ట్యాంకర్ (కేఏ32 ఏసీ1117)ను వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న 5 మంది మంది ఘటనా స్థలంలోనే చనిపోయారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం సీఐ దస్తగిరి సంఘటనా స్థలానికి పోలీసు సిబ్బందితో చేరుకుని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 8 మంది మృతిచెందారు. వారిలో ఇద్దరు పురుషులు, ఆరు మంది మహిళలు ఉన్నారు. 9 మందిని కర్నూలుకు రెఫర్ చేశారు. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మరో నలుగురిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. మృతిచెందిన వారిలో కుమార్(50) (కనకాయనహల్లి గ్రామం, కర్ణాటక రాష్ట్రం), దీపిక వీణ(42) (కనకాయనహల్లి గ్రామం, కర్ణాటక రాష్ట్రం), సునీల్(40) (చిత్తహల్లి గ్రామం), యశోద అలియాస్ తాయమ్మ (60) (చిత్తహల్లి గ్రామం), పుట్టమ్మ(55), (ఊదేవ గ్రామం, కర్ణాటక రాష్ట్రం), లోలాక్షి (చిట్టిహల్లి గ్రామం,), మీనాక్షి (ఊదేవ గ్రామం), బెల్లి (05), (కనకాయనహల్లి గ్రామం, కర్ణాటక రాష్ట్రం). **– 13 మంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు** చిలకలడోన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అమృత, శోభ, ధన్యశ్రీ, దీపక్, దీక్షిత, ప్రతాప్, తేజశ్విని, వర్షిత, నవీన, జయమ్మ, సంజన, భారతమ్మ, సునీతలను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం తరలించారు. **– ఘటనా స్థలానికి చేరుకున్న డీఎస్పీ** ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, మంత్రాలయం సీఐ దస్తగిరి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన రెండు వాహనాలను ప్రొక్లెన్ సాయంతో పక్కకు తీయించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. **– సంఘటన స్థలానికి చేరుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ:** ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదానికి గల రెండు వాహనాలను పరిశీలించారు. **– కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ :** మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. **– మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే సంతాపం :** చిలకలడోన గ్రామ సమీపంలో బొలెరో వాహనం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం బాధాకరమని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి వాపోయారు. బాధితా కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. **– రోడ్డు ప్రమాదం ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన దేశ ప్రధాని, రాష్ట్రపతి :** కర్నూలు జిల్లా మంత్రాలయం–చిలకలడోన వద్ద ప్రయాణికులు ప్రయాణిస్తున్న బొలెరో గూడ్స్ వాహనం రోడ్డు ప్రమాదానికి గురైన ఘటనలో 8 మంది మృతిచెందారు. ప్రమాదంపై భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, భారతదేశ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

వెల్దుర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మండలంలోని రామాళ్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చేరుకులపాడు గ్రామములో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వడదెబ్బ గురించి అసంక్రమిత వ్యాధులపై జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. మహేశ్వరప్రసాద్ పాల్గొని ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించినారు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప మిగిలిన సమయాల్లో ఎండలో ఉండరాదాన్నారు,ఎండలు అధికంగా ఉండడము వలన ఎండలో తిరిగితే వడదెబ్బకు గురి అవుతారని అలా ఎవరైనా అస్వస్థత గురైతే మీ గ్రామంలోని ఆశా కార్యకర్త, అంగన్వాడి కార్యకర్త,ఆరోగ్య కార్యకర్తల దగ్గర నుంచి ఓఆర్ ఎస్ ప్యాకేట్స్ తీసుకొని దాన్ని తాగడం వలన కూడా వడదెబ్బ బారి నుండి బయటపడవచ్చునని అన్నారు.అలా ఓఆర్ ఎస్ దొరకని నేపథ్యంలో నిమ్మ రసంలో కొంచెం ఉప్పు,కొద్దిగా చక్కర వేసుకొని కలుపుకొని తాగితే కూడా డిహైడ్రేషన్ నుంచి బయట పడతారన్నారు,ఎక్కువ అస్వస్థత గురైతే 108 అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తీసుకెళ్లి సరైనా వైద్య చికిత్స అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్, మల్లికార్జున ,సామజిక ఆరోగ్య అధికారి కరుణాకర్, ఆశా కార్యకర్త మరియు ఖలీల్ పాల్గొన్నారు.

చిలకలడోన సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మంత్రాలయం నియోజకవర్గంలోని చిలకలడోన గ్రామం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఎమ్మిగనూరు నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దైవ దర్శనార్థం వెళ్తున్న భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు.ఈ ఘటన కూటమి ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రహదారి భద్రత, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సదుపాయాలను బలోపేతం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మృతుల కుటుంబాలకు గౌరవప్రదమైన పరిహారం వెంటనే ప్రకటించాలని కోరారు.యాత్రికులు అధికంగా ప్రయాణించే మార్గాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

వెల్దుర్తి బాలికల హైస్కూల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

వెల్దుర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం చంద్రావతి అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు .మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్. ఎస్సీ ఎస్టీ మైనారిటీ మరియు మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ లు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ ప్రజాస్వామ్యానికి బలమైన పునాది మన రాజ్యాంగం. రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే వాళ్ళు మంచివాళ్ళ అని అంబేద్కర్ తెలిపారు అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత విద్య ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇలాంటి గొప్ప మహనియులను మనం ఎప్పటికీ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్మె జయన్న. సుగురు వెంకటేశ్వర్లు బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. సురేష్ (యుటిఎఫ్) నాయకులు. అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

"నేస్తం బడికి రా" కార్యక్రమం..

కర్నూలు విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: నేస్తం బడికి రా అనే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ద్వారా ప్రారంభించిన ఒక ప్రత్యేక కార్యక్రమం. దీని ప్రధాన ఉద్దేశం డ్రాపౌట్స్ ను తగ్గించి పిల్లలందరిని తిరిగి బడికి రప్పించడం మని జిల్లా కలెక్టర్ ఏ సిరి అన్నారు. ఈసదర్భంగా కలెక్టర్ బంగ్లాలో పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమ ముఖ్యాంశాలు వంద శాతం ఎన్‌రోల్ మెంట్ 5-18 సంవత్సరాల వయసు గల పిల్లలందరు బడిలో చేరేలా చూడడం, డ్రాపౌట్స్ గుర్తింపు: బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి చేర్పించడం, విద్యార్థుల రెగ్యులర్ హాజరును పెంచడం. సమాజ భాగస్వామ్యం: ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వాలంటీర్లు స్థానిక నాయకుల భాగస్వామ్యం చేయడం.

కార్యక్రమ అమలు విధానం:

డోర్ టు డోర్ సర్వే: ఉపాధ్యాయులు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి బడి మానేసిన పిల్లల వివరాలు సేకరించడం. అవగాహన ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహ కల్పించడం బడిబాట: పిల్లలను తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించడం, బ్రిడ్జికోర్సులు వయసుకు తగ్గ తరగతిలో చేర్చడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం **ఉపాధ్యాయులు:** సర్వేలో పాల్గొనడం, పిల్లల వివరాలు ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేయడం, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను బడికి పంపేలా ప్రోత్సహించడం, డ్రాపౌట్స్ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతీసుకోవడం. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి మైనార్టీవర్గాల సంక్షేమానికి కృషిచేస్తా

- ఘనంగా జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్ష ప్రమాణస్వీకారం

కర్నూలు విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: పార్టీ అభివృద్ధికి మైనార్టీ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ షాహిన్ అన్నారు. గురువారం మౌర్యఇన్ శ్రీఆర్య కన్వెన్షన్ హాల్ నందు భారతీయ జనతాపార్టీ మోర్చా అధ్యక్షురాలిగా జిల్లా కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాష, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌లు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిజెపి యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధిక్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వుశేన్ మియా, మోనార్టీ మోర్చా జోనల్ ఇంచార్జీ హలవిన్ బాబు, కర్నూలు జిల్లా సీనియర్ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు, పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రాలయం రోడ్డు ప్రమాదం హృదయ విదారకం

- ఆసుపత్రికి చేరుకుని బాధితులకు ధైర్యం చెప్పిన టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామ శివారులో అశోక్ లేలాండ్ వాహనం ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయి, 14 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాధ ఘటనపై స్పందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. అనంతరం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన టీడీపీ ఇన్‌చార్జి క్షతగాత్రులను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెబుతూ ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి బాధను పంచుకున్నారు. ఈ దుర్ఘటనలో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ప్రభుత్వం మరియు పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. అధికారులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. అలాగే మృతిచెందిన భౌతికకాయాలను వారి స్వగ్రామాలకు తరలించేందుకు మా ప్రభుత్వం తరపున అంబులెన్స్ సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మంత్రాలయం టౌన్ టీడీపీ ప్రెసిడెంట్ వరదరాజులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అరెస్టు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16,ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని నందిపాడు గ్రామానికి చెందిన గుర్రాల కంబగిరి రాముడు అలియాస్ శ్రీరాం అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న సిఐ రమేష్‌బాబు అతన్ని అరెస్టుచేసి అతని వద్ద ఉన్న రూ.24 వేలు సీజ్‌చేశారు. గురువారం రాత్రి జరుగుతున్న ముంబాయి ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ జట్ల గెలుపోటములపై గుర్రాల కంబగిరి వద్ద బెట్టింగ్ ఆడిన 8 మందిపై క్రికెట్ బెట్టింగ్ కేసు నమోదుచేసినట్లు సిఐ రమేష్ బాబు తెలిపారు.

అంబేద్కర్ గురుకుల బాలిక పాఠశాలలో ఇంటర్మీడియెట్‌లో 100 శాతం ఉత్తీర్ణత

- ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ

పగిడ్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి మార్చినెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలు వెల్లడించారు. గురువారం ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ పరీక్షలకు సీనియర్ ఇంటర్మీడియెట్ ఎంపిసిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.1000 మార్కులకు గాను ఎంపిసి గ్రూపులో జి.రజిత 957 మార్కులు సాధించి గురుకులపాఠశాల టాఫర్‌గాను, ఎస్.మేఘన ఎంపిసిలో 954 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, కె.మానస ఎంపిసిలో 947మార్కులు సాధించి తృతీయస్థానంలో నిలిచారు. బైపీసి గ్రూపులో 100 శాతం ఉత్తీర్ణతసాధించారన్నారు. 1000 మార్కులకు గాను బి.అమృత బైపీసిలో 982 మార్కులు, యం.పల్లవి బైపీసిలో 982 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో 98.6 శాతం విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ ఎంపిసిలో 100శాతం ఉత్తీర్ణత సాధించారనీ, 470 మార్కులకు గాను యం.మహిమాజ్యోతి 459 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ బైపిసి గ్రూపులో 455 మార్కులకు గాను 449 మార్కులు సాధించిన యం.నిర్మల ప్రథమస్థానంలో నిలిచారు. ఇంటర్మీడియెట్‌లో 98.6శాతం ఉత్తీర్ణతస్థాధించగా,ప్రథమ సంవత్సరంలో ఎంపిసిగ్రూపులో 100శాతం బైపిసి గ్రూపులో 97.29 శాతం విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

ఆదర్శపాఠశాలలో ఇంటర్మీడియెట్‌లో 85శాతం ఉత్తీర్ణత

- ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి

పగిడ్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : పగిడ్యాల ఆదర్శపాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి మార్చినెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 73 మంది విద్యారులు హాజరుకాగా 67 మంది ఉత్తీర్ణులు కావడంతో 85శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 1000 మార్కులకు గాను ఎంపిసి గ్రూపులో లీలావతి 941 మార్కులు సాధించి టాపర్‌గాను, బైపీసి గ్రూపులో షేక్ సమీన్ 966 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారనీ, సిఈసిలో జయంతి 1000 మార్కులకుగాను 955 మార్కులు సాధించి సిఈసి గ్రూపులో టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో జాహ్నవి 455 మార్కులకు గాను 442 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎంపిసి గ్రూపులో జి అనూష 470 మార్కులకు గాను 427మార్కులు సాధించి ఎంపిసి గ్రూపులో టాపర్‌గా నిలిచారు. సిఈసి గ్రూపులో మంజుల 500 మార్కులకు గాను 353 మార్కులు సాధించి సిఈసి గ్రూపులో టాపర్‌గా నిలిచారనీ ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి సంవత్సరంలో 86 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 85 శాతంతో ఉత్తీర్ణులైనవారి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ మల్లికార్జున అభినందనలు తెలిపారు. **కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియెట్‌లో 93శాతం ఉత్తీర్ణత :** పగిడ్యాల కస్తూర్బా బాలికల విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి మార్చినెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఎంపిసి గ్రూపులో 14మంది విద్యార్థినీలు పరీక్షలు రాయగా 13మంది ఉత్తీర్ణులు కావడంతో 93 శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. 1000 మార్కులకు గాను టి.భారతి 961 మార్కులు సాధించి టాపర్‌గాను,ఏ.లక్ష్మి 939 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, కే.శివమ్మ 877 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 29 మంది పరీక్షలకు హాజరు కాగా 12 మంది ఉత్తీర్ణులు కావడంతో 42శాతం ఉత్తీర్ణత సాధించారు. పి.మౌనిక 470 మార్కులకు గాను 443 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. టి.జాన్సీ 470 మార్కులకు గాను 369మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు. బి.రాజ్యలక్ష్మి 470 మార్కులకు గాను 456మార్కులు సాధించి తృతీయస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఉష తెలిపారు.

100 ఇళ్లకు ఒక వ్యాపార వేత్తను తయారు చేయండి

కోవెలకుంట్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : పొదుపు సంఘాలకు సంబందించి ప్రతి ఈ నారి రోజుకు 10కుటుంబాలు సర్వే చేసి 100ఇళ్లకు ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలని డిపియం రంగారావు కోరారు. గురువారము మండల మహిళా సమాఖ్య కార్యాయంలో ఎపియం చంద్రశేఖరు అధ్యక్షతన ఈ నారీమనులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ నారీ మణులు రోజుకు ఒక యస్‌హెచ్‌జీ గ్రూపులో 10కుటుంబాలను సర్వే చేయాలనిచెప్పారు. వారు ఆర్థికంగా ఎదగడానికి ఉన్నతి రుణమా, ,బ్యాంకు రుణమా, సిఐయఫ్‌రుణమా, అంతర్గత రుణాలు, స్త్రీనిధి ఇలా ఏ రుణమయు కావాలని సర్వే చేయాలని చెప్పారు. ఇలా చేయడము వల్ల 100కుటుంబాలకు కలిపి ఒక వ్యాపవేత్తను తయారు చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సిసిలు కృష్ణమూర్తి,గోపాల్,రవి, బాగ్యమ్మ పాల్గొన్నారు.

నేడు వాహనాలు వేలం

కోవెలకుంట్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : కోవెలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో వాహనాలను బహిరంగ వేలము వేస్తున్నట్లు సిఐ సందీప్‌యాదవ్ చెప్పారు. అక్రమ మద్యము తరలిస్తుండగా పట్టుబడిన వాహనాలను సూపడెంట్ అనుమతితో బహిరంగ వేలము నిర్వహిస్తున్నామని చెప్పారు. వేలంలో పాల్గొను వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నాలని చెప్పారు. పాట పాడిన వ్యక్తులు సొమ్ముచెల్లించి వాహనాని వెంటనే స్వాదీనము చేసుకోవాలని చెప్పారు.

బైపిసిలో స్టేట్ ర్యాంకు సాధించిన కోవెలకుంట్ల విద్యార్థి

కోవెలకుంట్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణానికి చెందిన పెద్దిరెడ్డికుమారుడు గోపిరెడ్డి. ప్రజ్వన్‌చరణ్‌రెడ్డి రెండవ సంవత్సరము బైపిసిలో స్టేట్ ర్యాంకు సాదించారు 1000కి 965 మార్కులు సాదించారు. దీనితో తల్లిదండ్రులు అనందోత్సవము సంబరాలు జరుపుకున్నారు

గూడూరులో డి.జెలకు అనుమతి లేదు

గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : వివాహ వేడుకలకు, శుభకార్యక్రమాలకు డిజెలకు అనుమతి లేదని గూడూరు ఎస్సై రాజ కుల్లాయప్ప అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆయావీధులల్లో వేల పాలలు లేకుండా డిజె లను వినియోగించడం వల్ల పట్టణప్రజలకు తీవ్రఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఈ డిజెలకు అనేక సార్లు స్థానికులు అనుమతులు ఇవ్వరాదని వినతులు వచ్చాయని, అందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇక నుంచి డిజెలు వాడితే చర్యలు తీవ్ర తరంగా ఉంటాయని హెచ్చరించారు. శుభకార్యక్రమాల పేరుతో డిజెలు వినియోగించడం ద్వారా యువకులు తప్పతాగి అల్లర్లను ప్రేరేపిస్తున్నారన్నారు. అందుకే ఎవరైనా డిజెలను వినియోగిస్తే వాటిని సీజ్ చేయ డమే గాక చర్యలు తీసుకుంటామన్నారు.ఈ విషయంపై స్థానికప్రజలు పోలీసుల హెచ్చరికలను పాటించాలని, ఎవరైన రాజకీయ పలుకుబడితో ప్రయత్నిస్తే కూడా చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

కోట్ల హర్షను ఘనంగా సత్కరించిన వైసీపీ శ్రేణులు

కోడుమూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : రాష్ట్ర వైసీపీ నాయకులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలకు కోడుమూరు వైసీపీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ శ్రేణులు కోట్ల హర్షకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగానే కోడుమూరు వైసీపీ నాయకులు యాపదిన్నే మద్దిలేటితో పాటు అనుచరగణంతో కోట్ల హర్షకు జన్మదిన వేడుకలు తెలుపుతూ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మహేంద్ర గౌడ్,శ్రీనివాసరెడ్డి,ప్రతాప్ పాల్గొన్నారు.

అక్రమ మద్యంలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వేలం..

కోసిగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : కోసిగి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యంలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఎక్సైజ్ అధికారులు వేలం వేసారు. గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సిఐ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణరెడ్డి నేతృత్వంలో గురువారం వేలాలనునిర్వహించగా సుమారు 10 మంది దాకా ఈ వేలం పాటల్లో పాల్గొన్నారు. దీంతో 15 ద్విచక్ర వాహనాలను వేలం వేసారు. ఆర్టీవో తనిఖీల అనంతరం గుర్తించి 15 వాహనాలను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నేతృత్వంలో బహిరంగ వేలం వేయడం జరిగింది. దీంతో ఈ వేలం పాట ద్వారా ప్రభుత్వానికి రూ.59,590లు ఆదాయం సమకూరినట్లు భార్గవరెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలలో ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్‌సాగర్, హెడ్ కానిస్టేబుల్ కిశోర్‌కుమార్, సిబ్బంది మునిరంగడు, భరత్, రవి, పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సామాజిక సేవకులు..

కోసిగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : సమాజంలో సేవలు అందించడమే కాకుండా మానవత్వంతో మసలుతూ తమకు చేతనంతగా సాయం అందిస్తూ ముందుకు సాగుతునార్రు కొంత మంది సామాజిక సేవకులు.. ఈ నేపథ్యంలోనే తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో అనాధగా పడి ఉన్న వృద్ద శవానికి పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటి సభ్యులు లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాని చాటుకున్నారు.. మంత్రాలయం మండలం తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో అనాథ వృద్ధుడు(70) అనారోగ్య కారణాలతో అక్కడనే మృతి చెందాడు. ఈ వృద్ధుడి దగ్గర ఎలాంటి ఆధార్‌కార్డు గానీ ఏ ఇతర సమాచారం గానీ లేకపోవడం జరిగింది. మృతి చెందిన వృద్ధుడు అనాధ అని గుర్తించిన పోలీసులు వెంటనే ఎమ్మిగనూరులోని పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటి వ్యవస్థాపకులు సింగనేటి నరసనకు తుంగభద్ర రైల్వే పోలీసులు సమాచారం అందించారు. దీంతో సమాచారం అందుకుని సొసైటి సభ్యులు, టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేమ్ రాజు వెంటనే తుంగభద్రకు వెళ్లి మృతి చెందిన వృద్ధుడి శవాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పరీక్ష నిమిత్తం పోలీసుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచారు. గురువారం ఈ వృద్ధ అనాధ శవానికి ఎమ్మిగనూరులోని బిసి స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించి పూల మాలలు వేసి మానవత్వాన్ని చాటుకునార్రు.

క్రిష్ణగిరిలో ఘర్షణ కేసు నమోదు

క్రిష్ణగిరి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో గురువారం రోజు ఇరువర్గాల మధ్యన ఘర్షణ చోటుచేసుకున్నది.యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు శివకుమార్ అతనితోపాటు 5మంది ఎరుకలి విజయ్ అతనితో పాటు 5మధ్యన పాతకక్షలతో ఘర్షణ పడ్డారని వారిపై కేసులపై నమోదు చేసినట్లు యస్.ఐ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 15 వ తేదిన గ్రామశివారులో హైస్కూల్ దగ్గర గురుకొండ శ్రీనివాసులుకు నత్తి ఉండటంతో అతని మాట్లాడేటప్పుడు అదే గ్రామానికి చెందిన ఎరుకల విజయ అతడిని చూసి ఎగతాళి చేశాడు. ఈ విషయంపై ఇద్దరి మధ్యన వాగ్వివాదం చోటుచేసుకున్నది. ఈ విషయం మనసులో పెట్టుకొని గురువారం రోజు ఇరువర్గాల మధ్యన ఘర్షణ చోటుచేసుకొని రక్తపు గాయాలు అయినాయి.ఈ సంఘటనపై ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు యస్.ఐ పెర్కొన్నారు.

మే 9న జాతీయ లోక్ అదాలత్

ఆదోనిలీగల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 9వ తేదీన ఆదోనిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ గురువారం తెలిపారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజీకాబడే క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ ఒక చక్కటి పరిష్కార మార్గమని తెలిపారు. కక్షిదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీబీజీరాంజీ ఉపాధి హామీ పనులు పరిశీలన

మద్దికెర, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; మద్దికెర మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న వీబీజీరాంజీ ఉపాధి హామీ పనులను బుధవారం అంబుడ్స్‌పర్సన్ డాక్టర్ సురేంద్ర పరిశీలించారు. ఉపాధి శ్రామికులు చేస్తున్న పనిని పరిశీలించి వారికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. శ్రామికుల యొక్క విజ్ఞప్తులను విన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నర్సిరెడ్డి, అసిస్టెంట్ సుధాకర్, రాజ్‌కుమార్ ఉన్నారు.

ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సహకారంతో మండలంలో వేగంగా అభివృద్ధి పనులు

చిప్పగిరి,ఏప్రిల్ 16,ప్రభాతవార్త : ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి సహకారంతో మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నట్లు బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు, మండల టిడిపి కన్వీనర్ కొండా పురుషోత్తం,సీనియర్ టిడిపి నాయకులు బోగేష్,జనార్ధన్ స్వామి అన్నారు. గురువారం వారు స్థానిక సొసైటీ చైర్మన్ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ వైకుంఠం జ్యోతి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన 5 నెలల వ్యవధిలోనే దాదాపు 2.50 కోట్ల రూపాయలతో చిప్పగిరి మండలంలో ఆయా గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం,నేమకల్లో ప్రాథమిక హెల్త్ సెంటర్ నిర్మాణం,చిప్పగిరిలో ఎమ్మార్సీ నూతన భవన నిర్మాణం,వికలాంగుల భవనం ఏర్పాటు, కుందనగుర్తిలో నూతన పంచాయతీ భవన నిర్మాణం,ఖాజీ పురంలో మినరల్ వాటర్ (ఫిల్టర్ నీళ్ళు) ప్లాంట్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. మున్ముందు మరింత అభివృద్ధి బాటలో నడిచేలా ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి మండల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

ఆస్పరి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా భోదన పిల్లలకు అందిస్తున్నామని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి కోరారు. గురువారం స్థానిక జడ్పీహెచ్ పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టి ప్రైవేట్ పాఠశాలలు వద్దు. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో సాంకేతిక విజ్ఞానంతో కూడిన భోధన చేస్తున్నామని తెలిపారు. చిన్నతనం నుండే పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేలా సాధన చేస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫామ్ అని కొనుగోలు చేయాలి, ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కావున తల్లిదండ్రులు తమ పిల్లల భవిషత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు తెలిపారు.

ముక్కెళ్ళ మాజీ సర్పంచ్ తలారి సుజాతకు ఘన సన్మానం

తుగ్గలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ తలారి సుజాత, తలారి రామచంద్ర దంపతులను బుధవారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయితీ సెక్రటరీ రామాంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాజీ సర్పంచ్ దంపతులకు పూల మాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. తిరుపాల్‌నాయుడు మాట్లాడుతు సర్పంచ్‌గా తలారి సుజాత తన పదవికాలంలో గ్రామాభివృద్ధికి విశేష కృషిచేశారని కొనియాడారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిబద్దతతో పని చేసిన వారి సేవలు అభినంధనీయమన్నారు. గ్రామ పెద్దలు, ఫీల్ అసిస్టెంట్ బాలు, వెంకటేష్. పులిరాజు, గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

విపత్తు సమయాలలో అగ్నిమాపక సేవలు

పత్తికొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ఎక్కడైన విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే అక్కడికి చేరుకొని అగ్నిమాపక సేవలు అంధిస్తుందని ఫైర్ అధికారి దివాకర్ తెలిపారు. గురువారం ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాల సంధర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో ర్యాలీ నిర్వహించి డెమో నిర్వహించి అవగాహన కల్పించారు. రాష్ట్ర విపత్తులను కాపాడుకునేందుకు సురక్షితమైన పాఠశాల, ఆస్పత్రులు సామర్థ్యంలో మంటలను నివారించడానికి కావలసిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో డెమె ద్వారా చూపించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అసిసెంట్ స్టేషన్ ఆఫీసర్ ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, లీడింగ్ ఫైర్‌మెన్ పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు మీ జీవితాలలో వెలుగు నిస్తాయి

- మాజీ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్

నందికొట్కూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ఉచిత శిక్షణ శిబిరంలో మీరు తీసుకున్న శిక్షణతో మీ జీవితాలలో వెలుగు నిస్తాయని నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. గురువారం కర్నూలు పట్టణం పుల్లారెడ్డి ఇంజనీరింగ్ సమీపంలోని డాన్ బాస్కో ఆధ్వర్యంలో సిస్టర్స్ నిర్వహిస్తున్న చైతన్య గృహిణి ట్రెనింగ్ సెంటర్ నందు ఉచిత టైలరింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి కర్నూలు క్యాథలిక్ అధ్యక్షఖండ పీఠాధిపతులు గౌ.రెవరెండ్ డా.గోరంట్ల జాన్సేస్, మాజీ ఎమ్మెల్యే ఆర్థర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిక్షణ పొందిన వారిని ఉద్దేశించి వారు మాట్లాడుతు ఈ శిక్షణతో మీ యొక్క జీవితాలలో మార్పు రావాలని, మీ జీవితానికి ఓ ఆధారంతో పాటు ఆత్మ విశ్వాసం, మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబనతో మీ యొక్క జీవితాలను మెరుగు పరుచుకొని మిగితా వారికి ఆదర్శంగా ఉండాలని వారు తెలిపారు. శిక్షణ పూర్తి అయిన వారికి కుట్టు మిషన్‌ను నిర్వాహకులు ఇస్తారన్నారు.ఈ శిక్షణలో నందికొట్కూరు తో పాటు వివిధ ప్రాంతాల నుండి మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినీల విజయకేతనం

ఆస్పరి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ఇంటర్మీడియెట్ 2025-26 పరీక్షా ఫలితాల్లో ఆస్పరి కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థినీలు ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ షారోన్‌స్మైలి తెలిపారు. మొదటి ఇంటర్ నందు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పటాన్ నఫీన్ మున్నిసా 447/455 మార్కులతో ఫస్ట్ ర్యాంక్, పి.ముంతాజ్ 444/455 మార్కులతో సెకండ్ ర్యాంక్, కమ్మరి జయశ్రీ 441/455 మార్కులతో మూడవ ర్యాంక్, చింతగింజల శశికళ 439/455 మార్కులతో నాలుగవ ర్యాంక్, కాకర్ల స్వాతి 438/455 మార్కులతో 5వ ర్యాంక్, సాధించగా అలాగే ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరంలో 96 ఉత్తీర్ణత లో ఉలేబీడు ఐశ్వర్య 966/1000 మార్కులతో ఫస్ట్‌ర్యాంక్, బండమీద మల్లిక 963/1000 మార్కులతో రెండవ ర్యాంక్, ఆదోని రాజేశ్వరి 961/1000 మార్కులతో మూడవ ర్యాంక్ సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీలను కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది అభినంధనలు తెలిపారు.

లీడర్లను తయారు చేసే ఫ్యాక్టరీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

- మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

ఆదోనిటౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్థసారథి ఆదోని నియోజకవర్గంలో పార్టీ ఎదుగుదల కోసం, నాయకులకు మనోస్థైర్యాన్ని పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అమరావతి నగర్ 35వ వార్డు మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పార్థసారథి చేతులమీదుగా బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మాట్లాడుతూ అందుకు నిదర్శనమే నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమమని ఆమె తెలిపారు. గ్రామస్థాయి, వార్డు స్థాయి లీడర్లకు మీ వార్డులో లేదా మీ గ్రామంలో ఫలానా వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వచ్చిందని, మీరు వారింటికి వెళ్లి వారిని వెంట బెట్టుకుని రావాలని ఫోన్ ద్వారా నాయకులకు తెలపడం అనేది ఆదోని చరిత్రలో మొట్టమొదటిసారి చూస్తున్నామన్నారు. అలాగే ఎమ్మెల్యే పార్థసారథి పక్కన నిల్చొని వారి యోగక్షేమాలు తెలుసుకుని, వార్డు లేదా గ్రామ నాయకుల చేతులమీదుగా చెక్కులు పంపిణీ చేయడమనేది ఆదోని నియోజకవర్గంలో బీజేపీ నాయకులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడమేగాకుండా గ్రామ వార్డు స్థాయిలో నాయకత్వానికి గుర్తింపు వస్తుందన్నారు. అమరావతినగర్ 35వ వార్డుకు సంబంధించి రెండు చెక్కుల ద్వారా రూ.1.05 లక్షలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మకు బాధితులు కృతజ్ఞతలు తెఇయజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజుగౌడ్, జనసేన పట్టణాధ్యక్షులు రేణువర్మ, బీజేపీ నాయకులు ఎ.వి.సురేష్, పరశురామ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

హొలహర్వి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని ఏపీ వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు క్రిష్ణమూర్తి అన్నారు. గురువారం మండల పరిధి లోని అర్థగేరి గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులను ఆయన పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ఎన్‌డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి వీబీజీరాంజీని ప్రవేశ పెట్టింద న్నారు. ఈ చట్టం ద్వారా ఉపాధికూలీలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే వీబీజీరాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకాన్ని కొనసాగించా లని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయం తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు.జాబ్‌కార్డు ఉన్న ప్రతికుటుంబానికి 125 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.

నారా లోకేష్‌తోనే టీడీపీ పార్టీకి ఉజ్వల భవిష్యత్

- టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి

గడివేముల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త; టీడీపీ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు అని, ఇది సరికొత్త చరిత్రకు నాంది అని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ నియామకం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కీ.శే. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వారసత్వం, సీఎం చంద్రబాబునాయుడు రాజకీయ పాఠశాలలో పెరిగిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తన స్వయంకృషితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రత్యర్థుల విమర్శలను తన పనితీరుతోనే తిప్పి కొట్టిన నాయకుడని, యువగళం పాదయాత్ర ద్వారా కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 3132 కి.మీ. నడిచి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. పాణ్యం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. టీడీప పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందరికీ నంద్యాల టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నా న్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో టీడీపీ పార్టీ మరింత శక్తివంతంగా మారుతుందన్నారు. 2029 ఎన్నికల్లో కూటమి పార్టీ విజయానికి ఏ శక్తి అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు.

04 page 17_04 page 17.qxd 16-04-2026 PM 10:30 Page 1

ఉరుములు మెరుపులు గాలి వాన భీభత్సం

గోనెగండ్ల,ఏప్రిల్,16,ప్రభాతవార్త :
మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు గాజులదిన్నె, హెచ్ కైరవాడి, నెరుడుప్పల, ఐరన్‌బండ, ఎన్నెకండ్ల, కులుమాల, చిన్నమరివీడు, గ్రామాలలో గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులు ఈదులు గాలులతో కూడిన వర్షం కురిసింది.దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాత్రి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదురు గాలుల కారణంగా ఈ గ్రామాలలో,పంట పోలాలో 20 నుంచి 30 విద్యుత్ స్థభాలు నెలకొరిగినట్లు తెలుస్తుంది.అలాగే ప ంట పోలాలలో విద్యుత్ ట్రాన్ స్ఫార్మర్ కూడా గాలివానకు నేలకొరిగాయి.ఈదురు గాలులు కారణంగా కర్నూలు ఆదోని ప్రధాన రహాదారిలో రోడు పక్కన ఉన్న చెట్లు నెలకోరిగిన కారణంగా వాహానాల రాకపోకలకు ఇబ్బ ందిగా మారింది.దాదాపు రెండు గంటలు వాహానాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. గోనెగండ్ల,హెచ్ కైరవాడి,గాజులదిన్నె ఐరన్‌బండ గ్రామాల మద్య దాదాపు 30 చెట్లు నెలకొరిగినట్లు తెలిసింది.ఉరుములు,మెరుపుల కారణంగా పంట పోలాల్లో ఉన్న రైతులు,గోర్రెలు,మేకలు పెంపక దారులు భయాందోళనకు గురుయ్యారు.కోసి ఆరవేసుకున్న మొక్కజోన్న పంట వర్షం కారణంగా తడిసిపోయింది.దీంతో రైతులన్నలు లభోది బోమంటున్నారు.కాగా గోనెగండ్లలో ఒక మోస్తారు

వర్షం కురిసింది.కురిసిన వర్షం కంటే గ్రామాలలో ఉరుములు,మెరుపులు గాలి భీభత్సం సృష్టించింది. ఉరుములు మెరుపులతో గ్రామాలను అతలాకుతలం చేసింది. చిన్నమరివీడు, పెద్దమరివీడు, అలువాల, ఎర్రబాడు,గ్రామాలతో పాటు మరో 4 గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీంతో మండలం లోని పలు గ్రామాలు అందకారంలో మగుతున్నాయి. విషయం తెలుసుకున్న మండల విద్యుత్ అధికారులు స్థభాలు ఎన్ని కింద పడిపోయాయో తెలుసుకొని వాటిస్థానంలో కొత్త స్థంబాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి

: డ్రోన్ టెక్నాలజీ, గ్రీన్ స్కిల్లింగ్‌పై ప్రత్యేక దృష్టి
: మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రోత్సాహం

కర్నూలు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :
జిల్లాలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్, ఐటీఐ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలను సేకరించి వారికి తగిన శిక్షణ అందించాలని సూచించారు. ముఖ్యంగా కన్స్ట్రక్షన్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాల్లో శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిపాదిత డ్రోన్ సిటీ దృష్ట్యా డ్రోన్ టెక్నాలజీలో యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, ఇందుకు ట్రిపుల్ ఐటీడీఎం వంటి ప్రతిష్టాత్మక సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. మహిళల సాధికారత కోసం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసే చిరుధాన్యాల ఉత్పత్తులను రిటైల్

షాపులకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రీన్ స్కిల్లింగ్ కాన్సెప్ట్ కింద పునరుత్పాదక ఇంధన రంగంలో యువతకు శిక్షణ ఇచ్చి సుమారు 12,000 ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో చర్యలు తీసుకోవాలని నెడ్ క్యాప్ మరియు ఉపాధి కల్పన అధికారులను ఆదేశించారు. స్కిల్ సెంటర్ల ద్వారా ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులతో పాటు ఉన్నత విద్యపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు పెంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఇండస్ట్రీస్ జీఎం అశోక్ కుమార్, డీఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పీఓ లోక రాజ్ తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి ఆగ్రో ఎంటర్ప్రైజెస్లో విత్తనాలు, ఎరువులు సీజ్.

: విలువ రూ,2,12,080/ జిల్లా వ్యవసాయ అధికారి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 16ప్రభాతవార్త :
ఎమ్మిగనూరు ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న త్రివేణి ఆగ్రో ఎంటర్ప్రైజెస్ నందు అస్మికంగా తనిఖీలో భాగంగా విత్తనాలను తనిఖీనీ జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్, విత్తన దుకాణం తనిఖీలో భాగంగా కొత్తిమీర విత్తనాలకు సంబంధించి లైసెన్సు కంపెనీ లైసెన్సు ఎక్స్పైర్ అయినవి వ్యాపారం చేస్తున్నందుకు విత్తనాలను సీజ్ చేశారు. దీని ఖరీదు రూ. 1,65,60000 మొత్తం 240 కేజీలు మరియు మైక్రో న్యూట్రియన్స్ ఎరువులు ఎరువుల లైసెన్సులో ఓ ఫారం ఇంక్లూడ్ చేయనందుకు గాను 180 కేజీ గాను రూ.46480/ఎరువులను సీజ్ చేయడమైనది మరియు విత్తనాలకు సంబంధించి పత్తి విత్తనాలకు సంబంధించి విత్తన కంపెనీ ఎసెన్ లైసెన్స్ ఎక్స్పైర్ అయ్యి బిజినెస్ చేస్తున్నందుకు గాను 80 ప్యాకెట్లు దీని విలువ రూ 72080/ మరియు కొత్తిమీర విత్తనాలు సంబంధించిన కంపెనీ లైసెన్సు ఎక్స్పైరీ బిజినెస్ చేస్తున్నందుకు గాను 30 విలువ రూ 14400/స్టాఫ్ సేల్ ఇవ్వడం జరిగినది, స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయనందుకుగాను మరియు పురుగు మందులు విత్తనాలు ఒకే చోట ఉంచి బిజినెస్ చేయవద్దని మరియు సెపరేట్గా ఉంచి బిజినెస్ చేయాలని హెచ్చరించారు. అలాగే కిరణ్ హైబ్రిడ్ సీడ్స్ నందు విత్తనాలను తనిఖీ చేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు, రసూల్ పాల్గొన్నారు.

తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త
కర్నూలు సి క్యాంపులోని టీజీ కళాక్షేత్రంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలి తెలుగు నాటక రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది కళాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు టి జి వెంకటేష్ కళాకారులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా కందుకూరి పురస్కారాన్ని గాడి ఆంజనేయులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టి.జి. వెంకటేష్ మాట్లాడుతూ, కళలు మనుగడకు స్ఫూర్తిదాయకమని, సమాజ అభివృద్ధిలో నాటక రంగానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. కళాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.కార్యక్రమంలో పలువురు నాటక కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్‌కు శుభాకాంక్షలు..

వెల్దుర్తి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన యువ నాయకులు, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు టిఈ. బలరాం గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కర్నూలు జిల్లా నుంచి తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన ఎమ్మెల్సీ బీ.టీ. నాయుడు కి, పత్తికొండ నియోజక వర్గం నుంచి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా నియమితులైన తుగ్గలి నాగేంద్ర కు శుభాకాంక్షలు తెలియజేశారు.

మనస్థాపముతో రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

నంద్యాల, ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఎలక్ట్రికల్ డిపార్టు మెంటులో పని చేస్తున్న జయపాల్‌అనే ఉద్యోగి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు చెప్పారు. వారు తెలిపిన వివరాల మేరకు రైల్వే శాఖలో ఎలక్ట్రికల్ డిపార్టమెంటులో ఉద్యోగము చేసే జయపాల్ క్వార్టర్సులో ఉంటున్నారు. 25 సంవత్సరాలుగా రైల్వేలో ఉద్యోగము చేస్తున్నారు. అయితేఈయన భార్యతో కుటుంబ కలహాల వల్ల గత 8 సంవత్సరాలు నుండి విడిగా ఉంటున్నారు. తన ఇద్దరు కుమార్తెలను దగ్గర పెట్టుకుని వారిని పోషించుకుంటు ఉద్యోగము చేస్తున్నారు. అయితే ఇటీవల భార్య భరణము కోసం కోర్టును అశ్రయించింది. దీనితో పోలీసులు అరెస్టు వారంటు ఇవ్వడముతో మనస్థాపము చెందిన జయపాల్ గురువారము ఉదయము రైల్వే కింద పడి అత్మహత్య చేసుకున్నాడని చెప్పారు.

నీటి భద్రతకు సాగునీటి సంఘాలే బలమైన ఆధారం ..

: జలధార-జల హారతి కార్యక్రమాన్ని ప్రాధాన్యతతో అమలు చేయాలి ..
: భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణపై దృష్టి ..
: వర్షాధారంపై ఆధారపడిన జిల్లాలో నీటి వినియోగంపై అవగాహన అవసరం

కర్నూలు, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:
నీటి భద్రత, సంరక్షణలో సాగునీటి సంఘాల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జలధార-జల హారతి కార్యక్రమ నిర్వహణపై సాగునీటి సంఘాల అధ్యక్షులు, జల వనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశం లో ఆమె మాట్లాడారు. జిల్లాలో జలధార-జల హారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూగర్భ జల మట్టాన్ని పెంచడం, నీటి వనరులను సంరక్షించడం, సాగునీటి వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలని వివరించారు. గ్రామాల పరిసరాల్లో ఉన్న చెరువులు, కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్ల తొలగింపు, చెరువులు -కాలువల అనుసంధానం, వర్షపు నీటి సంరక్షణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, సూక్ష్మ నీటి సాగు విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వినియోగంపై చర్చలు నిర్వహించి, భూగర్భ జలాలను పెంపొందించే మార్గాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం మంచి వర్షపాతం కారణంగా జిల్లాలో భూగర్భ జల మట్టం సగటున 6.6 మీటర్లకు చేరుకుందని, అయితే కోసిగి ప్రాంతంలో ఇది 27 మీటర్ల లోతులో ఉన్నదని తెలిపారు. జిల్లాలో కేవలం 20 శాతం భూములకే సాగునీటి సదుపాయం ఉండగా, మిగిలిన 80 శాతం భూములు వర్షాధారంపై ఆధారపడి ఉన్నాయని వెల్లడించారు. వరి పంటకు అధికంగా నీటి వినియోగం జరుగుతుండటంతో, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జలవనరుల శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర విభాగాల సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువ మరమ్మత్తుల కోసం రూ.380 కోట్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఉపయోగించుకోవాలి

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః
నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తిపన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ గురువారం తెలిపారు. ఆస్తిపన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 30లోపు ఆస్తిపన్నుపై 50శాతం వడ్డీరాయితీని వినియోగించుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. శివారు ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా తమప్రాంతాల సమీపంలోని సచివాలయాల్లోనే ప్రత్యేక కౌంటర్ల ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20, 21వ సచివాలయాలు, కేఎంసి పాత కార్యాలయం, బి క్యాంపు ఆరోర నగర్, రాజీవ్



గృహకల్ప 92, 93 సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84, 85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61, 62 సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు అమల్లో ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో జనరద్దీ, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.

ముగ్గురు బైక్ దొంగలు.. ఆరెస్ట్..!

: 12 మోటార్ సైకిళ్లను రికవరీ అభినందించిన ఎస్పీ, డిఎస్పీ

ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :
ఎమ్మిగనూరులో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు బైక్ దొంగలను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. గురువారం సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూర్ డిఎస్పీ భార్గవి మర్రివాడ ఆదేశాల మేరకు ఎమ్మిగనూర్ టౌన్ సిఐ. శ్రీనివాసులు, ఎస్ఐ. మధుసూదన్ రెడ్డి మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి, కానిస్టేబుళ్లు హుస్సేన్ బాషా, గోపాల్, సుధాకర్, రవి ప్రకాష్ రెడ్డి, లక్ష్మన్న లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టి, రాబడిన సమాచారం మేరకు గురువారం ఉదయం ఎమ్మిగనూర్ పట్టణంలోని మిలిటరీ కాలనీ శివార్లలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, వారు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. పట్టుబడిన నిందితుల పూర్తి వివరాలు కురువ వెంకటేష్, తండ్రి కురువ పెద్ద బజారి, పెద్ద మర్రివీడు గ్రామం, గోనెగండ్ల మండలం వడ్డే మధుసూదన్, తండ్రి వడ్డే మల్లికార్జున, వడ్డే స్ట్రీట్, పెరవలి గ్రామం, మద్దికెర మండలం. పింజారి ఉస్సేన్, వయస్సు తండ్రి నబిసాబ్, కోట స్ట్రీట్, ఎమ్మిగనూర్ పట్టణానికి చెందిన నిందితులు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూర్ టౌన్, పత్తికొండ మరియు పరిసర ప్రాంతాలలో తిరుగుతూ, పార్క్ చేసి ఉంచిన మోటార్ సైకిల్ ను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేసి, వాటిని నగర శివార్లలో దాచిపెట్టి తరువాత అమ్మే విధానాన్ని అనుసరిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. మొదటి నిందితుడి పై గతం లో సుమారు 20 మోటార్ సైకిల్ దొంగతనం కేసులు, రెండవ నిందితుడి పై ఒక కేసు, మూడవ నిందితుడి పై ఒక కేసు ఉన్నట్లు తెలిసింది. పోలీసులు నిందితుల వద్ద నుండి మొత్తం 12 మోటార్ సైకిళ్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. మొత్తం రికవరీ చేసిన మోటార్ సైకిల్ విలువ సుమారు రూ.12,50,000/ గా అంచనా వేయబడిందన్నారు. ఈ రికవరీలోఎమ్మిగనూర్ టౌన్ పోలీస్ స్టేషన్కు చెందిన 9 కేసులలో 09 మోటార్ సైకిల్ లు. పత్తికొండ పోలీస్ స్టేషన్కు చెందిన 1 కేసులో 01 మోటార్ సైకిల్, జడ్చర్ల టౌన్ (తెలంగాణ రాష్ట్రం) కు చెందిన కేసులో 01 మోటార్ సైకిల్, కౌతాళం పోలీస్ స్టేషన్కు చెందిన 1 కేసులో 01 మోటార్ సైకిల్, మొత్తం 2 కేసులలో 12 మోటార్ సైకిల్ లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. మోటార్ సైకిల్ దొంగతనాల కేసులను ఛేదించి, భారీ మొత్తంలో మోటార్ సైకిళ్లను రికవరీ చేసిన ఎమ్మిగనూర్ టౌన్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మరియు ఎమ్మిగనూర్ డిఎస్పీ అభినందించారు. వాహనాలను ఎక్కడైనా పార్క్ చేసినప్పుడు సురక్షితంగా సైడ్ లాక్, హ్యాండిల్ లాక్ చేయాలి. వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలి. వాహనాల యొక్క తాళాలు వాటి అరుగుదలను బట్టి తాళాలు మార్చుతూ ఉండాలి. పెయిడ్ పార్కింగ్ లేదా సిసి కెమెరా లు ఉన్న ప్లేస్ లలో మాత్రమే పార్క్ చేయాలి.అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్ల వద్ద మరియు దుకాణాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

లోక్‌సభ స్థానాల పెంపుపై కాంగ్రెస్ వ్యతిరేకత

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :
లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన ప్రాంతీయ అసమానతలకు దారితీసే ప్రమాదం ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ విమర్శించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభా ఆధారంగా కాకుండా జీఎస్‌డీపీ ఆధారంగా స్థానాల పునర్విభజన జరగాలని డిమాండ్ చేశారు. 2026 డిలిమిటేషన్ ప్రక్రియతో ఉత్తర రాష్ట్రాలకు ప్రాధాన్యం పెరిగి, దక్షిణ రాష్ట్రాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు వ్యతిరేకత లేదని, కానీ కుల గణన, జనగణన అనంతరం అమలు చేయాలని సూచించారు. పారదర్శకతతో అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బతుకన్న, సాంబశివుడు, ప్రతాప్ పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబాకి ప్రత్యేక పూజలో జిల్లా కలెక్టర్

డోన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త
డోన్ పట్టణ సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్నటువంటి శిరిడి సాయిబాబా స్వామి వారిని గురువారం జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియా స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించారు కలెక్టర్ గారు సాయిబాబా మందిరానికి వస్తున్నారని సమాచారం అందుకున్న తెలుగుదేశం యువనేత ధర్మారం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి శిరిడి సాయిబాబా కమిటీ సభ్యులు చాటుకొండ శ్రీనివాసులు కందుకూరి పార్థసారథి ఆల మల్లికార్జున రెడ్డి కొండ సురేష్ శ్రీరాములు కలిసి కలెక్టర్ కి ఆలయ మర్యాదలతో సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు ఆమె వెంట డోన్ ఆర్టీవో నరసింహులు తాసిల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

కోగిలతోటలో గడ్డివాములు దగ్ధం

- రైతుల కష్టానికి నిప్పుటించిన దుండగులు
- ప్రభుత్వ సాయం కోరుతున్న గ్రామస్తులు

హొళగుంద, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో దుండగుల దుశ్చర్యతో రైతుల కష్టానికి నిప్పంటించిన ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. గ్రామానికి చెందిన పెద్ద తాయన్న కొనుగోలు చేసిన 4 ఎకరాల గడ్డివాము, అలాగే సిద్ధప్ప (రామంజిని కుమారుడు) ఏడు ఎకరాల గడ్డివాములకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితులు వాపోయారు. రైతులకు దాదాపుగా లక్షకు పైగా నష్టం వాటిల్లిందని వాపోయారు. మధ్యాహ్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గడ్డివాముల దగ్గర ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో గడ్డి వాములు క్షణాల్లో అగ్నికి ఆహుతయ్యాయి. రైతులు ఎంతో కష్టపడి, అప్పులు చేసి కొనుగోలు చేసిన గడ్డి పూర్తిగా నాశనమవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బాధితా రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం గాకుండా గ్రామంలో దర్యాప్తు చేపట్టి నిందితులను శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితా రైతులు కోరుతున్నారు.

100రోజుల జలధారతో.. భూగర్భ జలాల పెంపు

389 పనుల్లో నీటి నిర్వహణ యాక్షన్‌ప్లాన్ సిద్ధ
నంద్యాల ,ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన 100రోజుల జలధార కార్యక్రమాన్ని సమర్థవంతముగా అమలు చేసి జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని 3నుండి 6మీటర్ల వరకు పెంచాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను ఆదేశించారు. బుదవారముకలెక్టరు చాంబర్‌లో100 రోజుల జలధార కార్యక్రమంపై సంబందిత అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేషములో జలవనరుల వాఖ యస్ఈ శివశంఖరరెడ్డి, భూగర్భ జలఅదికారి రఘురాం, డ్వామా పిడి సూర్యనారాయణ ,జలధార కార్యక్రమ ప్రత్యేక అదికారి లక్ష్మికాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 100రోజుల జలధార కార్యక్రమాన్నిఇ పకడ్బందీగా అమలు చేసి భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రర్ధ తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. వాగుల పునరుద్ధరణ క్యాస్కేడ్ వ్యవస్థలబలోపేతము స్ట్రిమ్ కనెక్టివిటీ ,బాగస్వామ్య భూగర్భ జలాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తేమ లేని పొడి వాతావరణము ,,నీటి కొరత సవాళ్లనంద్యాలజిల్లాలో తేమగా లేని పొడి వాతావరణ పరిస్థితులు ఉండటముతో భూగర్భజలాలు ప్రదానంగా వర్షాదారము ఉంటున్నయాని కలెక్టరు పేర్కొన్నారు. సాగు కోసం అదికంగా భూగర్భ జలాలపై అదారపడటబము వల్ల అనేక మండలాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడముతో పాటు కాలానుగుణంగా నీటి కొరత తీవ్రంగా మారుతోందన్నారు. కుంబేరు, గుండ్లకమ్మ వటంఇ ఉపబేసినులు కీలక పాత్ర పోసిస్తున్నాయని మొత్తం 46 మైక్రో బేసిన్ అదారముగా సమగ్ర ప్రణాలిక లు రూపొందిస్తున్నామని కలెక్టరు చెప్పారు. ట్యాంక్ క్యాస్కేడ్‌వ్యవస్థల బలోపేతము జిల్లాలో 330చెరువులో27 క్యాస్కేడ్ వ్యవస్థలు ఉండి అవి 86 చెరువులను అనుసందానిస్తున్నాయని తెలిపారు. క్యాస్కేడ్ కెనెక్టివిటీ స్ట్రీమ్ కనెక్టివిటీ మెరుగుపరచడము ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేవడుతున్నామని పేర్కొన్నారు.

389 పనుల్లో యాక్షన్ ప్లాన్ సిద్ధం,,
జిల్లాలో నీటి నిర్వహణ కు సంబందించి 389 పనులను గుర్తించి ఫీడర్ ఛానళ్లు శుభ్రపరచడము డీ సిల్టింగ్ చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 407 పనుల డేటా సేకరనణ జరుగగా 155 పనులను దృవీకరించి మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని అదేశించారు.